వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 02 ఫిబ్రవరి 2023

## గ్రామీణ క్రీడలు ప్రోత్సహించడం అభినందనీయం :డిఎస్పీ



రాయచోటి.ఫిబ్రవరి01 ప్రభాతవార్త

రాయచోటి పట్టణం ఐకె పాఠశాల నందు యూత్ ఐకాన్ వినయ్‌కుమార్ ఆద్వర్యంలో గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం పట్ల అభినందనీయమని రాయచోటి డిఎస్‌పి శ్రీదర్ అన్నారు. గత మూడు రోజులుగా నిర్వహించిన ముగింపు వేడుకలలో బుదవారం ముఖ్యఅతిథిగా డిఎస్పీ శ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్బముగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి చూపుతూ యూత్ ఐకాన్ వినయ్‌కుమార్ జిల్లా స్థాయి కబడ్డి ఛాంపియన్ షిప్‌ని విజయవంతంగా నిర్వహించారన్నారు. మనోజ్‌కుమార్‌రెడ్డి, శివగంగిరెడ్డి మాట్లాడుతూ క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించే కార్యక్రమం వినయ్‌కుమార్ నిర్వహించడం అభినందనీయమన్నారు. పోటీలలో విజేతలుగా బాలుర జట్టు దేవపట్ల హై సూ ్కల్, బాలుర గాలివీడు హై స్కూల్ జట్టు క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ బహు మతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరాజు, అమర్‌నాధరెడ్డి, వీరాంజనేయులు, లలితమ్మ, సులోచన, పుష్ప, కరుణాకర్, అలి, అన్నమయ్య జిల్లా పిడిలు, ఉపాద్యాయులు విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ వ్యవస్థతో ప్రజల చెంతకే పాలన : ఎమ్మెల్యే

గాలివీడు.ఫిబ్రవరి01 ప్రభాతవార్త

గ్రామ సచివాలయాల వ్యవస్థతో ప్రజల చెంతకే పాలన అందించడం చరిత్రాత్మకమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుదవారం గాలివీడు మండలంలోని కొర్లకుంట గ్రామ సచివాలయ నూతన భవన నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సచివాలయాలు రాష్ట్రాభివృద్ధికి ప్రమాణికాలుగా నిలిచాయన్నారు. ప్రతిగ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ క్లీనిక్‌లను ప్రభుత్వం నిర్మిస్తోందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ప్రజల ముంగిటికే పారదర్శకంగా సేవలు అందిస్తోందనా న్నరు. మన రాష్ట్రంలో అమలువుతున్న సచివాలయ వ్యవస్థ ఇతర రాష్ట్రాలకు, దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జల్లా సుదర్శన్‌రెడ్డి, మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి, ఖాదర్‌మోహిద్దీన్, ఎంపిడివో శేఖర్ నాయక్, తహాశీల్దార్ దైవాదీనం, నూలివీడు వైద్యాధికారిణి డా.స్రవంతిరెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కడప, అన్నమయ్య జిల్లాలకు బడ్జెట్‌లో మొండిచేయి

### ఉక్కు పరిశ్రమ ఊసేలేదు... రైల్వేలైన్లకు దిక్కులేదు

### రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి అసంతృప్తి



రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

కేంద్ర బడ్జెట్‌లో కడప, అన్నమయ్య జిల్లాలకు మొండిచేయి మిగిలింది. నామమాత్రపు నిధులు కూడా కరవయ్యాయి. ముఖ్యమైన ప్రాజెక్టుల ఊసే లేదు. రైల్వే అభివృద్ధి ఊసే లేదు. రెండు జిల్లాల్లో ప్రత్యేక కేటాయింపులపై కనీస సమాచారమే లేదు. పోలవరానికే నిధులు కేటాయించకపోవడంపై లోక్‌సభలో వైకాపా పక్ష నేత, రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడం పరిశీలిస్తే ఏ స్థాయిలో కేంద్రం నిధుల కేటాయింపు చేసిందో అర్థం చేసుకోవచ్చు. 2 జిల్లాల పరిధిలో నిర్దిష్టమైన నిధుల కేటాయింపుకు సంబంధించి కనీస సమాచారం కూడ లేకపోవడంతో బిజెపి నేతలు నోరు మెదపడంలేదు. ప్రధానంగా దేశవ్యాప్త బడ్జెట్‌కు సంబంధించిన కేటాయింపులు తప్ప పనులవారిగా బడ్జెట్ కేటాయింపులు లేవనే సాకును భాజపా నేతలు చెబుతున్నారు. ఏది ఏమైనా ఆర్థిశాఖమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వైకాపా వర్గాలు కడప ఉక్కుపరిశ్రమ, కడప – బెంగుళూరు రైల్వేమార్గం పనులకు నిధులు కేటాయిస్తాయని భావించారు. అయితే కడప ఉక్కు పరిశ్రమకు ఇటీవలే జెఎస్‌డబ్ల్యు సంస్థ పరిశ్రమ ఏర్పాటుకు ముందుకు రావడంతో అందుకు రాష్ట్ర ప్రభుత్వ వాటాగా నిధుల కేటాయింపుపై ప్రకటన లేదు. దీంతో ఉక్కు పరిశ్రమ ఊసే లేనట్లు తెలుస్తోంది. మరో వైపు కడప – బెంగుళూరు రైల్వేలైను పనులకు నిధుల కేటాయింపుపై స్పష్టతే లేదు. దీనికితోడు గత ఆర్థిక సంవత్సరమే కాకుండా జగన్ సర్కార్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేంద్రం కేటాయించిన నిధులకు రాష్ట్ర వాటా కేటాయింపులు సక్రమంగా లేకపోవడంతో రైల్వేబోర్డు కూడ పట్టించుకోవడంలేదు. ఫలితంగా కనీస నిధులు కూడా మంజూరు కావడంలేదు. ఫలితంగా కడప – బెంగుళూరు రైల్వేలైను పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం నిధుల కేటాయింపును నీతిఅయోగ్ సిఫార్సుల మేరకే నిధులు కేటాయించడం జరుగుతోంది. అయితే నీతిఅయోగ్ కేంద్ర ప్రభుత్వ పథకాలకు, పనులకు రాష్ట్ర వాటా కేటాయింపులు సక్రమంగా లేకపోవడంతో జిల్లాలవారిగా ఆయా పనులకు కూడా కేటాయింపులపై విముఖత వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రాలకు కేంద్రం నిధులు నీతిఅయోగ్ సిఫార్సుల ప్రకారమే జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను కేంద్రం పట్టించుకోవడంలేదు. అందుకు ఉదాహరణే రాష్ట్రానికి ప్రధానమైన పోలవరం ప్రాజెక్టు పనుల ఊసే లేకపోవడం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం కేటాయింపుల్లో ఏమాత్రం ఆశావహంగా ఉండవన్నది స్పష్టమవుతోంది. నిధుల కేటాయింపుపై రైల్వే, ఇతర శాఖలకు సంబంధించి రేపటికి స్పష్టత వచ్చే అవాశం ఉంది.



## క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురండి

### -సమిష్టి విధులతో ప్రజలకు మెరుగైన సేవలందించండి

### -జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

రాయచోటి.ఫిబ్రవరి01 ప్రభాతవార్త

ఏఆర్ డి మొబలైజేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. జిల్లా సాయుధ పోలీస్ బలగాలకు రెండు వారాల పాటు నిర్వహించిన మొబలైజేషన్ కార్యక్రమం బుదవారంతో ముగిసింది. స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో బుదవారం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా ఏఆర్ సిబ్బందికి ప్రతి ఏటా మొబలైజేషన్ కార్యమ్రకం నిర్వహించి విధులలో నైపుణ్యం, ఫిజికల్ ఫిట్‌నెస్ ను మెరుగుపరచడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున తర్ఫీదు అంశాలను మరోసారి గుర్తు చేసుకుంటూ మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుకునేందుకు దోహదం చేస్తాయన్నారు. ఏఆర్ పోలీస్‌లు దైనందిన విధులు సవాళ్లతో కూడుకున్న వేనన్నారు. ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమర్థవంతంగా విధులు నిర్వహించడం జరిగిందన్నారు. వృత్తిగత నైపుణ్యాలు పెంపునకు, ఆర్థిక క్రమశిక్షణపై నిపుణలచే మొబిలైజేషన్ లో భాగంగా ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు.



బిడిటీం ప్రిజనర్స్ ఎస్కార్ట్, పిఎస్‌ఓలు, డ్రైవర్స్, తదితర సిబ్బంది విధులు ఈ కోవకు చెందినవే అన్నారు. విధులలో నైపుణ్యాన్ని బాగా మెరుగుపరుచుకోవాలని పలు మెళుకువలు సూచించారు. సిబ ంది సంక్షమంలో భాగంగా పలు చర్య లు తీసుకుంటున్నామని తెలిపారు. మొబిలైజేషన్ ప్రక్రియలో కీలకంగా విధులు నిర్వర్తించిన అధికారులు, సిబ్బందికి ప్ర శంసా పత్రాలు అందజేశారు. ఈ మొబిలైజేషన్ ప్రక్రియలో నిర్వహించిన ఫైరింగ్ నందు అత్యుత్తమ ప్రతిభను కనబ రిచిన ఏఆర్ సిబ్బందికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ డా.రాజ్‌కమల్, ఎఆర్ డిఎస్‌పి మెహబూబ్‌బాషు, ఆర్‌ఐలు మహబూబ్‌వలి, జావేద్,

# యువకుడు దారుణ హత్య

**- స్నేహితునికి తీవ్ర గాయాలు - సాయిబాబా థియేటర్ సమీపంలోని రఘువైన్స్‌లో ఘటన**

**- కత్తులతో విచక్షణారహితంగా పొడిచి హతమార్చిన వైనం - ఘటనా స్థలంలోనే కుప్పకూలిన యువకుడు**

**- ఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ వెంకట శివారెడ్డి**

కడప క్రైం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:

ప్రశాంతంగా ఉన్న కడప నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. నడిబొడ్డున వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న సాయిబాబా థియేటర్ పక్కనే ఉన్న రఘు వైన్స్‌లో బుధవారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో దారుణ హత్య జరిగింది. స్థానిక రాజారెడ్డి వీధికి చెందిన పేటా రేవంత్(22) అనే యువకుడిని ఇరువురు వ్యక్తులు కత్తులతో విచక్షణారహితంగా పొడిచి హత్య చేశారు. ఈ ఘటనలో అతని స్నేహితుడు అభిలాష్‌ను కూడా పొడవడంతో అతనికి తీవ్ర రక్తగాయమైంది. హృదయం చలించే ఈ ఘటనకు సంబంధించి స్థానికుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. రాజారెడ్డివీధికి చెందిన నాగరాజు కుమారుడు రేవంత్ అతని స్నేహితుడు అభిలాష్ బుధవారం రాత్రి మద్యం సేవించేందుకు వెళ్లారు. అయితే వీరిరువురికి పరిచయం ఉన్న మరో ఇద్దరు యువకులు కూడా మద్యం సేవించి నలుగురు మద్యం మత్తులో ఉన్నారు. ఈ మేరకు వారి మధ్య మాటా మాటా పెరిగి గొడవ పడినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రేవంత్‌ను పథకం ప్రకారం కత్తులతో పొడవడంతో కడుపు, వెనక వైపు విచక్షణారహితంగా పొడవడంతో పేగులు అమాంతం బయట పడ్డాయి. రేవంత్ అక్కడికక్కడే తీవ్ర రక్తస్రావంతో మరణించాడు. ఈ గొడవలో అతని స్నేహితుడు అభిలాష్‌ను కూడా పొడిచారు. చికిత్స నిమిత్తం అతన్ని రిమ్స్‌కు తరలించారు. బార్‌లో మద్యం సేవిస్తున్న సమయంలో గొడవ జరగడంతో అక్కడి మద్యం ప్రియులందరూ భయభ్రాంతులకు గురై ఎక్కడివారు అక్కడ పారిపోయారు. సమాచారం అందుకున్న వన్‌టౌన్ సీఐ నాగరాజు, వారి సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని హత్య జంగడానికి గల కారణాలను సీసీ పుటేజీల ద్వారా గుర్తించడంతో పాటు బార్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.

**మృతదేహం వద్ద బోరున విలపించిన తల్లిదండ్రులు**



మృతుడు రేవంత్, రేవంత్ (ఫైల్‌ఫోటో)

తమ కుమారుడు హత్య గావించబడ్డాడని తెలియడంతో మృతుని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. డోన్‌లో ఓ వివాహ కార్యక్రమానికి వెళ్లి ఉదయాన్నే ఇంటికి వచ్చాడని తమ కుమారుడిని ఎవరు హత్య చేశారు.. అందుకు గల కారణాలు ఏంటని ఆమె విలపించడం చూపరులను కంట తడిపెట్టించింది. ఇంటి వద్ద నుంచి మందుల షాపు వద్దకు వెళ్లి మందులు తెస్తానని చెప్పి పరలోకానికి వెళ్లావా అని విలపించింది.

**ఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ**

హత్య జరిగిన విషయం తెలుసుకున్న కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని బార్ నిర్వాహకులతో మాట్లాడి సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ముద్దాయిలను త్వరలో పట్టుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని కుటుంబ కలహాలు, పాత కక్ష్యల నేపథ్యమా అనేది విచారిస్తామన్నారు. మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. కాగా కడప నగర నడిబొడ్డున వన్‌టౌన్‌కు కూత వేటు దూరంలో ఈ హత్య జరగడం పట్ల పలువురు పోలీసులపై పలు విమర్శలు గుప్పిస్తున్నారు. బార్లలో విచ్చలవిడిగా గొడవలు జరుగుతూ పొద్దుపోయే వరకు బార్లు నిర్వహిస్తున్నా పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

# బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దండి

### బాల్య వివాహాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు

### ఐసిడిఎస్ సమీక్షలో జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ

కడప, ఫిబ్రవరి01, ప్రభాతవార్త

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని,వీటిని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని వీసీ హాలులో ఐసీడీస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల వ్యవస్థ నిర్మూలన పై.. జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ....బాల్య వివాహాల రహిత కడప జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు.అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21 సంవత్సరాలు దాటిన తరువాతే వివాహాలు జరిపించాలని, నిబంధనలకు విరుద్ధంగా వివాహాలు జరిపించాలని చూస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. బాల్యవివాహాలు చేయడం వలన కలిగే నష్టాలు గురించి వారికి అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహల కట్టడి తో మాతా శిశు మరణాలు తగ్గించవచ్చని పేర్కొన్నారు. జిల్లాలోని సచివాలయ పరిధిలో మహిళా పోలీస్ సహకారంతో రిజిస్టర్ మెయింటైన్ చేసి తప్పకుండా పెళ్లిళ్ల వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే 18 సం.లోపు ఆడపిల్లలకు పెళ్లి కుదిరిందని తెలిస్తే పేరెంట్స్ పై కేసులు నమోదు చేస్తామన్నారు. పెళ్లి తంతు జరిపించే పూజారులు, మతపెద్దలు, ఫోటో, వీడియో గ్రాఫర్ లు, ఫంక్షన్ హాల్స్, మ్యారేజ్ బ్రోకర్స్, ప్రింటర్స్ ముందుగా వధు,వరుల వయస్సుతో ఆధార్ కార్డుతో సరిచూసుకొని పెళ్లిళ్లు జరిపించాలన్నారు.ఒకవేళ బాల్య వివాహాలు జరిపిస్తే పై న పేర్కొన్న వారందరీ పై కేసులు నమోదు చేయాలని సంబంధింత అధికారులను ఆదేశించారు.అలాగే సచివాలయ పరిధిలో ఉన్న వాలంటీర్ తన ఇళ్ల పరిధిలో పెళ్లిళ్ల సమాచారం పై అవగాహన కలిగి ఉండాలని,వారి పరిధిలో మైనర్లు పై పెళ్లిళ్లు జరిగితే , వాలెంటర్ల పై కూడా కేసు నమోదు చేయాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో గర్ల్ చైల్డ్ డ్రాప్ ఔట్స్ పైన ఖచ్చితమైన నిఘా ఉంచి, తిరిగి వాళ్ళని మళ్లీ స్కూల్లల్లో చేర్పించే వరకు బాధ్యత తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అలాగే స్కూల్స్ డ్రాప్ ఔట్స్ లో బాల్యవివాహాలు జరిగితే హెడ్ మాస్టర్,ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు,అంగన్వాడి కార్యకర్తల పై కేసులు నమోదు చేయాలని అన్నారు.. అలాగే ఫంక్షన్ హాల్స్, ఆలయాలు, చర్చిలు,షాది ఖానా ల ముందు బాల్యవివాహాల నిషేధం పై హెచ్చరికల ఐరన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. వివో మీటింగ్ లలో బాల్య వివాహాల రద్దు పై డిఆర్డీఏ, మెప్మా వారు కూడా అవగాహన కల్పించాలన్నారు. డిఎస్ఆర్ తో పాటు బాల్యవివాహాలపై ఖచ్చితంగా రిజిస్టర్ మెయింటైన్ చేయాలని పోలీస్ శాఖ వారిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ పిడి రాణి మెప్మా పీడీ రామ్మోహన్ రెడ్డి,డి.ఎం.హెచ్.ఓ నాగరాజు, జడ్పీ సీఈఓ సుధాకర్ రెడ్డి,మైనార్టీ సంక్షేమ అధికారి కిషోర్ కుమార్, ఐ అండ్ పీఆర్ ఏడి వేణుగోపాల్ రెడ్డి,పోలీస్ అధికారులు, సఖి సెంటర్ అధికారులు,మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి కార్యకర్తలపై వైసిపి కార్యకర్తలు హత్యాయత్నం



రామాపురం, ఫిబ్రవరి01, ప్రభాతవార్త

రామాపురం మండలంలోని రాచపల్లి పంచాయతీ నాయునివారిపల్లెకు చెందిన టిడిపి కార్యకర్త గురిగింజకుంట మల్లికార్జున నాయుడు సూరి నాయుడులు ఇరువురు రామాపురానికి బయలుదేరి వస్తుండగా పై అదే గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు అమృతనాయుడు, మల్లప్ప నాయుడు, మన్‌మోహన్ నాయుడు, అంజనప్ప నాయుడు, వీరాంజనేయులు నాయుడులు మామిడితోట కాడ కాపు కాసి మల్లికార్జున నాయుడుపై అత్యాయత్నానికి పాల్పడి తనపై కట్టెలతో రాడ్లతో దాడి చేస్తుండగా సూరి నాయుడు అక్కడ నుంచి తప్పించుకుని పారిపోయారని బాధ్యతనికి కాళ్లు చేతులు విరగొట్టి అక ్కడే పడేసి వెళ్లారని సమాచారం తెలుసుకున్న ఎస్ఐ కొండారెడ్డి తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లారు. తీవ్రంగా గాయపడి కింద పడి ఉన్న మల్లికార్జున నాయుడుని చికిత్స నిమిత్తం పోలీస్ వాహనంలో కడప రిమ్స్‌కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే మల్లికార్జున నాయుడు మల్లప్ప నాయుడు వీరు ఇరువురు అన్నదమ్ములు వీరికి భూతగాదాల్లో ఉన్నాయని మీరు ఒకరికొకరు కక్షలు పెంచుకున్నారని పిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు. అలాగే అమృతనాయుడు, అంజనప్ప నాయుడు, వీరాంజనేయ నాయుడు, భద్రయ్య నాయుడు, ఇటీవల గ్రామంలో అడవి జింక చనిపోతే దాని మాంసాన్ని వీరు తిన్నారని వీరిపై అధికారులకు జింకను చంపి తిన్నట్లుగా పై అధికారులకు పిర్యాదు చేశారని వీరి జైలుకు వెళ్లి ఇంటికి వచ్చారని వీరు తనపై కక్ష పెట్టుకున్నట్లు తెలిపారు. అలాగే గ్రామ సర్పంచ్ వెంకటరెడ్డి బలముతో మల్లికార్జున నాయుడుపై దాడి చేసినట్లు హత్యాయత్నానికి పాల్పడి కాళ్లు చేతులు విరగొట్టారని బాధితుడు పోలీస్‌లకు ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు. కడప అవుట్ పోస్ట్ పోలీస్‌లు కేసు నమోదు చేసి రామాపురం పోలీస్ స్టేషన్‌కు పంపించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు.

## అర్హులందరికీ జగనన్న సంక్షేమ ఫలాలు

### ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష

కడప, ఫిబ్రవరి01, ప్రభాతవార్త

దేశం లో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి గడప గడపకువెళ్లి సంతృప్తి స్థాయిలో సంక్షేమ పథకాలను అందించడం జరుగుతోందని, మనసున్న ముఖ్యమంత్రికి ఆశీర్వాదాలు అందించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. బుధవారం నగరంలోని రవీంద్ర నగర్ సచివాలయం-1 పరిధిలో 41 వ డివిజన్ డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగం, ఇంచార్జి ఎస్. జమాల్ వల్లి ల ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమాన్ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖామంత్రి అంజాద్ బాషా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ఉపముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి,వార్డు లోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ది సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు.లిలి ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఏదో ఒక పథకం ద్వారా ప్రతి గడపకు లబ్ది చేకూరిందని పలువురు లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి తోపాటు డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగం , 41 వ డివిజన్ ఇంచార్జి ఎస్. జమాల్ వల్లి,మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ సయ్యద్ ఇబ్రహీం మియా, డైరెక్టర్ బంగారు నాగయ్య యాదవ్, వై.కా.పా యువ నాయకులు ఉమైర్, కార్పొరేటర్లు షేక్ మహమ్మద్ షఫీ, బాలస్వామి రెడ్డి, నగర వై.కా.పా అధ్యక్షుడు సుబ్బారెడ్డి, ఇతర వైసీపీ నాయకులు రామ్మోహన్ రెడ్డి, ఆర్ఎస్ఐ తోట కృష్ణ, పసుపులేటి మనోజ్ కుమార్,షఫీఉల్లాహ్, అహమ్మద్, నాయకురాళ్లు టి.వి. సుబ్బమ్మ,పసుపులేటి విజయకుమారి, మరియులు, నారాయణమ్మ, కార్పొరేషన్‌ల ఛైర్మన్‌లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ పని అయిపోయింది

– కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మెన్ నర్రెడ్డి తులసి రెడ్డి

వార్త IVవ పేజీలో

## రాయచోటి సమస్యలపై రమేష్‌కుమార్‌రెడ్డితో చర్చించిన చంద్రబాబు

### -కార్యకర్తలకు భరోసా ఇవ్వాలి

### -నాయకులందరిని కలుపుకుని ముందుకెళ్లాలని సూచించిన బాబు

రాయచోటి.ఫిబ్రవరి01 ప్రభాతవార్త

రాయచోటి నియోజకవర్గం సమస్యల మీద రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డితో సుదీర్ఘంగా చర్చించారు. విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రమేష్‌కుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా నారాచంద్రబాబు నాయుడును కలిశారు. ఈ సందర్భంగా దుశా ్యలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం నియోజవకర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులును, కార్యకర్తలను కలుపుకుని పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు మేమున్నామని భరోసా ఇవ్వాలని రమేష్‌రెడ్డికి సూచించారు. అలాగే పార్టీ కార్యక్రమాలు పార్టీ సభ్యత్వాలు తదితర అంశాలపై చర్చించారు. తెలుగుదేశం పార్టీ చేపట్టిన బాదుడే బాదడు కార్యక్రమం రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమాలును నాయకులందరికి కలుపుకుని కార్యకర్తలను బలోపేతం చేసుకుని వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలు దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడే వారికి ప్రభుత్వం వచ్చిన వెంటనే తగిన రీతిలో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని చంద్రబాబు చెప్పినట్లు రమేష్‌కుమార్‌రెడ్డి ప్రభాతవార్తకు తెలిపారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన కార్యక్రమాలను చంద్రబాబు నాయుడు సమీక్షించినట్లు తెలిసింది. వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టితో విజయం సాధించాలని ఆ దిశగా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని రమేష్‌కుమార్‌రెడ్డికి దిశానిర్దేశం చేశారు.



**రమేష్‌రెడ్డి పార్టీ కార్యాలయం ఎదుట కార్యకర్తలు కోలాహాలం**

**మద్య బాణా సంచా కాల్చారు:**

రాయచోటి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి కార్యాలయం ఎదుట బుదవారం రాత్రి కార్యకర్తలు రమేష్‌కుమార్‌రెడ్డికి తెలుగుదేశం పార్టీ టికెట్ నారాచంద్రబాబు నాయుడు కేటాయించినట్లు భావించిన కార్యకర్తలు బాణా సంచా కాల్చారు. బుదవారం విజయవాడలో చంద్రబాబును కలిసిన రమేష్‌కుమార్‌రెడ్డి వారి మద్య సుదీర్ఘ చర్చలు అనంతరం కార్యకర్తలు రమేష్‌కుమార్‌రెడ్డి కార్యాలయం ఎదుట సందడి చేశారు.

## రెండు టన్నుల రేషన్ బియ్యం పట్టివేత... ఇద్దరు అరెస్టు

ఎర్రగుంట్ల ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

ఎర్రగుంట్ల మండల పరిధిలోని చిన్నదండ్లూరు క్రాస్ వద్ద అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులు ని అరెస్టు చేసినట్టు కలమల్ల ఎస్సై శివప్రసాద్ తెలిపారు. చిన్నదండ్లూరు గ్రామ పరిధిలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నట్టు రాబడిన సమాచారం మేరకు చిన్న దండూరు క్రాస్ వద్ద కాపుగాసి అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న లోకినేని గంగయ్య,సాకే రాజు అనే ఇద్దరు వ్యక్తులు ముదిగుబ్బకు తరలిస్తుండగా వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 2000 కేజీల రేషన్ బియ్యం మరియు రెండు ఆటోలు స్వాధీనం చేసుకొని ఆటోలు సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఉగాదికి మూడు రాజధానుల ముహూర్తం : ఎమ్మెల్యే

చాపాడు ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

నూతన తెలుగు సంవత్సరాది ఉగాది కే మూడు రాజధానుల ముహూర్తం ఖరారు అయినట్లు మైదుకూరు ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డి తెలిపారు. బుధ వారం మండల పరిధిలోని అల్లాడుపల్లె నూతన గ్రామ సచివాలయ ప్రారం భోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలన రాజధానిగా విశాఖ, సచివాలయ రాజధానిగా అమరావతి. న్యాయ సలహాల రాజధానిగా కర్నూల్. ఏర్పా టు జరగనున్నట్లు ఆయన తెలిపారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు సౌకర్యవంతంగా ఉందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు. టి.లక్ష్మయ్య. వైకాపా నాయ కులు కృష్ణారెడ్డి. జడ్పిటిసి భర్త శాంతరాజు. సోమల మహేశ్వర్ రెడ్డి. తిప్పిరెడ్డిపల్లె వెంకటరెడ్డి. తహసిల్దార్. సుభాని. ఈఓపీఆర్డి. రాధాకృష్ణ వేణి. పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్. మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## స్పర్శ లేని పొడలపై అవగాహన కలిగి ఉండాలి

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:



స్పర్శ లేని పొడలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోనంపేట వైద్యులు సిద్ధయ్య పేర్కొన్నారు. బుధ వారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్ కస్తూర్బా గురుకుల పాఠశాలలో విద్యార్థు లకు కుష్టు వ్యాధి, పోలియో, మసూచి గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శరంరపై ఎక్కడైనా స్పర్శ లేని పొడలు ఉన్నట్లయితే వాటిని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చూపించుకొని వైద్యం పొందాలని లేకుంటే అవి కుష్టు వ్యాధికి కారణం కావచ్చన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో రవీంద్ర, సూపర్‌వైజర్లు మనీ, ఏఎన్ఎంలు హెల్త్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## అచ్యుతాష్టకం, విష్ణు సహస్ర నామ స్తోత్రం పఠన పోటీలు

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:



టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ కడప శాఖ ఆధ్వర్యంలో బుధ వారం కడప వీహెచ్‌పీ కార్యాలయంలో విద్యార్థులకు అచ్యుతాష్టకం, విష్ణు సహస్ర నామ స్తోత్రం పఠన పోటీలు నిర్వహిం చారు. పది సంవత్సరాల లోపు విద్యార్థు లకు, అచ్యుతాష్టకం, 15 సంవత్సరాల లోపు విద్యార్థులకు విష్ణు సహస్రనామ స్తోత్ర ముల పోటీలను నిర్వహించినట్లు టీటీడీ ప్రోగ్రాం అసిస్టెంట్ టి.గోపిబాబు పేర్కొన్నారు. అచ్యుతాష్టకం విభాగంలో ప్రథమ బహుమతి సి.హర్షిత, ద్వితీయ స్థానం వి.ఉజ్వల, తృతీయ స్థానం ఎ.కావేరీ నిలిచి బహుమతులు కైవసం చేసుకున్నారు. కన్సోలేషన్ బహుమతి కె.దివ్యకృష్ణ అందించారు. శ్రీవిష్ణు సహస్ర నామ స్తోత్రం పోటీలలో ప్రథమ బహుమతి జి.దీప్తి సులోచన, ద్వితీయ బహు మతి ఎ.లక్ష్మీశైలజ, తృతీయ బహుమతి ఎం.రేవతి గెలుపొందారు. మూలే రామ మునిరెడ్డి, సి.వెంకట సుబ్బారెడ్డి, ఎం.చెన్నరాయులు, కొత్త నరసింహులు, చింత కుంట శివారెడ్డి, గండ్లూరి కృష్ణమోహన్, నాగరత్న సత్యాం బలు న్యాయ నిర్ణేత లుగా వ్యవహరించారు. ముఖ్య అతిథిగా వ్యాసాశ్రమం శ్రీశ్రీ నారాయణ నంద గిరి స్వామి హాజరయ్యారు. కార్యక్రమంలో శ్రీవారి సేవకులు రామ్ మహేష్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పగటి కలలు కంటున్న టీడీపీ నాయకులు : వైసిపి

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:



టీడీపీ అధికారంలోకి వస్తుందని ప్రతిపక్ష నేత చంద్రబాబు ఆయన తనయుడు నారా లోకేష్ ఇతర టీడీపీ నాయకులు పగటి కలలు కంటున్నారని వైఎస్ ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ ఎద్దేవా చేశారు. బుధవారం స్థానిక మారుతీ నగర్‌లోని తన కార్యాలయంలో విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల ముందు ఇంటికో ఉద్యోగం అంటూ జాబ్ రావాలంటే బాబు రావాలని టీడీపీ నాయకులు ఊదరగొట్టారని, వారి మాటలు నమ్మి ప్రజలు యువత 2014లో ఆ పార్టీకి అధికారం ఇచ్చా రన్నారు. అయితే ఐదేళ్లలో ఏ ఒక్కరికి ఉద్యోగం ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలన్నీ పీకేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఇప్పుడు యువగళం పేరుతో పాదయాత్ర చేస్తున్న లోకేష్ తాము అధికారంలోకి వస్తే ప్రతి ఏటా ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తామని చెప్పడం ప్రజలను వంచించడమే అన్నారు. చంద్ర బాబుకు కార్మికులు, ఉద్యోగ, ఉపాధ్యాయులపై చిన్నచూపు ఉందన్నారు. అంగన్ వాడీ కార్యకర్తలను గుర్రాలతో తొక్కించారని విమర్శించారు. ఉద్యోగులు, ఉపా ధ్యాయులను గౌరవించిన పాపాన పోలేదన్నారు. చంద్రబాబును మరోసారి నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు.

## బడ్జెట్‌లో వేతన జీవులకు ఊరట

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:



కేంద్ర బడ్జెట్‌లో ఆదాయ పన్నుల విషయంలో వేతన జీవులకు ఊరట కల్పించినప్పటికీ వారికి ఆదాయ సంపార్జన మార్గాల వైపు బడ్జెట్ కేటాయించి ఉంటే ఇంకా బాగుండేదని ఆర్థిక విశ్లేషకుడు డా.రమేష్ పిచ్చాయ్ అభిప్రాయ పడ్డారు. యువత కోసం పీఎం కౌశల్ పథకంలో భాగంగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల కోసం బడ్జెట్ కేటాయించడం మంచి నిర్ణయమన్నారు. కానీ లక్షల సంఖ్యలో ఖాళీగా ఉన్న ఉద్యోగ నియామకాలు గురించి ఊసే లేదన్నారు. బడ్జెట్ వ్యవసాయ రంగం కన్నా రైల్వే రంగానికి ఎక్కువ. గత ఏడాదితో పోలిస్తే నాలుగు రెట్లు పెంచినట్లు కనిపిస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు బడ్జెట్‌లో ప్రాధాన్యం కల్పిం చినప్పటికీ వాటిని సరిగ్గా అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నా యని చెప్పారు. బడ్జెట్‌లో మహిళా సమ్మాన్ బచత్ పథకం ద్వారా పొదుపు పథ కాన్ని ప్రవేశపెట్టడం మంచి పరిణామమన్నారు. ప్రత్యేక ఆకర్షణగా సప్తర్షి రీతిలో ఏడు రంగాలకు ప్రాధాన్యత కల్పించారు. అవి ప్రస్తుత వృద్ధిని చూపి స్తాయి. కానీ సమ్మిళిత వృద్ధిని చూపించలేవని అభిప్రాయపడ్డారు.

## లెప్రసీ పై పోస్టర్ ఆవిష్కరణ

సంబేపల్లి, ఫిబ్రవరి01, ప్రభాతవార్త



మండల పరిధిలోని గున్నికుంట్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యా ర్థులకు లెప్రసి కుష్టు వ్యాధిపై సంబేపల్లి డాక్టర్ సూర్యానారాయణరెడ్డి పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి అంటు వ్యాధికాదని ప్రారంభదశలోనే గుర్తించి వ్యాధి నిర్ధారణ చేసుకుంటే వైద్యులు సలహా సూచనలు ప్రకారం ప్రారంభ దశలోనే న యం చేసుకోవచ్చున్నారు. చర్మంపై స్పర్శలేని రాగి రంగు మచ్చలు కను బొమ్మ లు, కనురెప్పలు, వెంట్రుకలు రాలిపోవడం కనురెప్పలు మూతపడటం అరచేతు లు, అరికాళ్ల స్పర్శ కోల్పోవడం పాదాలలో బలహీనత నడుస్తున్నప్పుడు జారి పోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి వైద్యు లను సంప్రదించి లెప్రసి కుష్టు వ్యాధి పరీక్ష చేసుకుని నిర్ధారణ చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ హెల్త్ అసిస్టెంట్ రవిశంకర్, ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానానికే కాంప్యూటర్ శిక్షణ

పెద్దమండ్యం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



నిరుపేద విద్యార్థులకు ఉచి తంగా కాంప్యూటర్ పరిజ్ఞానం పెంపొం దించడమే లక్ష్యంగా క్రైసంస్థ సహకారంతో ఫోర్డు సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తు న్నట్లు తెలిపారు. బుధవారం మండలం లోని కలిచెర్ల.వెలిగల్లు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కంప్యూ టర్ శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్ఎం, భారతి, చంద్రశేఖర్లు మాట్లాడుతూ గ్రామీణప్రాంతాల్లో విద్యార్థులకు కాంప్యూటర్ శిక్షణ అవసరమని వారికిఅన్నిరకాల సహకారాలు అందిస్తామనిఅన్నారు. అందులో రాణించి ఉపాది పొందాలన్నారు. సహకరిస్తున్న క్రై,పోర్డు సంస్థలకు ధన్యవాదాలు తెలి పారు. శ్రీఅజయ్‌కుమార్, నరసింహులు, పివిరమణ,

## అవినీతికి అండగా మున్సిపల్ అధికారులు

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వివిధ భవనాలకు మరియు అపార్ట్మెంట్లకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్న, అనుమతి ఒక విధంగా తీసుకొని ఇష్టారాజ్యంగా పనులు జరుగుతున్న మునిసిపల్ అధికారులు రోజు గమనిస్తూ చర్యలు తీసుకోవడం లేదని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాపరెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ సందర్భంగా ములపాకు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న అపార్ట్మెంట్లు జి ప్లస్ ఫైవ్ అక్రమంగా అనుమతులు లేకుండా నిర్మిస్తూ ఉన్న, సెల్లార్లో రూములు కడుతూ ఉన్నా, సెట్‌బ్యాక్ లేకుండా నిర్మాణాలు జరుగుతున్నా మున్సిపల్ అధికారులు మామూళ్ళ మత్తులో ఉన్నారని, ఈ విషయాల మీద ఫిర్యాదు చేసి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా చర్యలు తీసు కోవడంలో అధికారులు తాత్సారం చేస్తున్నారని, భవన యజమానులు కిందిస్థాయి వ్యక్తుల దగ్గర నుంచి పై స్థాయి అధికారుల వరకు లంచాలు ఇచ్చామని ఎవరు ఏమి చేసుకోలేరని మాట్లాడుతున్నారని,నిన్నటి మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్లు అధికారులను నిలదీశారని, కానీ అధికారులు తిరిగి కౌన్సిలర్ల మీద ఆరోపణలు చేస్తున్నారని, ఈ విషయంలో కమిషనర్,మున్సిపల్ చైర్మన్ దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని, అలాకాని పక్షంలో మున్సిపల్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## సమస్యల పరిష్కారానికే గడపగడపకు మన ప్రభుత్వం : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా సంక్షేమం సమస్య లు తెలుసుకునేందుకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం కొత్తపల్లె పంచాయతీ అమృత నగర్ నాల్గవ సచివాలయం పరిధిలో నిర్వహిస్తున్న గడపగడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను సంక్షేమ పథకాల అమలుతీరును ఆయన అడిగి తెలుసుకుంటున్నారు ప్రజలు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను సత్వర పరిష్కా రానికి అధికారులను ఆదేశించారు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలోని మహిళలకు నేరుగా వారి ఖాతాలలో నగదును జమ చేస్తూ మహిళా సాధికారిక సాధించే దిశగా పలక పాలను కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు ఇలాంటి ముఖ్యమంత్రిని తిరిగి ఎన్నుకోవాల్సిన అవసరం ఆవ శ్యకత ప్రజలకు ఉందన్నారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ, ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, వైసీపీ మండల కన్వీనర్ మార్తల ఓబులరెడ్డి, కౌన్సిలర్లు ఇర్ఫాన్ భాష, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, పంచాయతీ 18వ వార్డు మెంబర్ ముద్దా అరుణ కుమారి, ఎస్ లక్ష్మీనారాయణ రెడ్డి, మోషే, అచ్చుగట్ల బీబీజాన్, తాటి లక్ష్మీదేవి, నంది రెడ్డి తిరుపాల్ రెడ్డి, కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, వాసు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



టిడిపి రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధి లోని పదవవార్డు హౌమస్ పేటలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబూతుల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వ హించిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జివి ప్రవీణ్ కుమార్ రెడ్డి బుధవారం పాల్గొన్నారు ఈ సందర్భంగా వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుసుకుంటూ రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమంపై ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు సామాన్యునికి అందనంత దూరంలో నిత్యవసర సరుకులు డీజిల్ పెట్రోల్ గ్యాస్ లాంటి ధరల పెరుగుదలను ప్రజలకు వివరించారు వైసీపీ అధి కారం చేపట్టిన మూడు నెలల సంవత్సరాలకే రాష్ట్రాన్ని 20 సంవత్సరాల వెనక్కు నెట్టుకొచ్చారని విమర్శించారు రాబోయే సావిత్రి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని బలపరిచి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉంద న్నారు కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి ఎస్ ముక్తియార్, రాష్ట్ర రైతు ఉపాధ్య క్షుడు కసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, రబ్బాచరణ్, పల్లారాజు, పల్లా అంజి బాబు, అల్లా సాయిరాం, అంజి, వెలవలి పద్మనాభరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సుంకర వేణుగోపాల్, మస్తాన్ గోలే, ఆంజనేయులు, పి మధు పాల్గొన్నారు.

## నేటి నుంచి లూర్దుమాత ఉత్సవాలు ప్రారంభం

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:



పాపాత్ములు పరివర్తన చెందేలారోజూ ప్రార్థించమని త్యాగ కృత్యాలు తపో క్రియల ద్వారా క్రీస్తుకు దగ్గరగా జీవించా లని ప్రజలందరినీ కోరిన తల్లి లూర్దు మాత అని మరియాపురం కేథడ్రల్ చర్చీ విచారణ గురువులు ఫాదర్ బిరుసు రాజా తెలిపారు. లూర్దుమాత తిరునాల ప్రారంభోత్సవం సందర్భంగా మరియా పురం పాత గుడి ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించి గోడ పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1858 ఫిబ్రవరి మాసం 11వ తేదీన దక్షిణ ఫ్రాన్స్ దేశంలోని లూర్దు నగరంలోని బెర్నాదత్ అనే బాలికకు దర్శనమిచ్చిందని అప్పటి నుంచి ఆమెను లూర్దుమాతగా కొనియాడుతున్నారని ఉత్సవాలు నేటి నుంచి 11వ తేదీ వరకు జరుగుతాయని ప్రతి ఒక్కరూ పాల్గొని తల్లి దీవెనలు వరములు పొందాలని ఆయన కోరారు. తిరునాల అధ్యక్షులు జోసఫ్ మాట్లాడుతూ 10, 11 తేదీల్లో పురవీధుల్లో తేరు ప్రదర్శన, ఆరాధన, సాంస్కృతిక కార్యక్రమాలు, వాలీబాల్ పోటీలు, బండలాగుడు పోటీలు ఉంటా యన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి పారవశ్యంతో పాల్గొని లూర్దుమాత ఆశీర్వాదాలు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్, విజయభాస్కర్, ఆనంద్, జోసెఫ్, ఆల్ఫోన్స్, లూర్దు, విచారణ పెద్దలు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రతో జగన్‌కు గెబులు : టిడిపి

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సొంత పార్టీలో వ్యతిరేకతను ఆపుకోవాలని, సొంత పార్టీ 35 మంది ఎమ్మెల్యేలు, ఇద్ద రు మంత్రులు, ఇద్దరు ఎంపీలు వైసీపీని వీడాలని ఉన్నారని కోటంరెడ్డి పేర్కొన్నా రని వైసీపీలో అసంతృప్తితో ఉన్నారని జగన్ ముందు సొంత పార్టీని చక్కదిద్దు కోవాలని టీడీపీ నగర ఉపాధ్యక్షుడు కొండా సుబ్బయ్య అన్నారు. బుధవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ భూస్థాపితం అయ్యే రోజులు దగ్గర పడ్డాయని లోకేష్ పాదయాత్రతో జగన్‌కు గుబులు పుట్టుకుందన్నారు. రాష్ట్రంలో రెడ్డి సామాజిక వర్గం టీడీపీ వైపే ఉందని క్రిస్టియన్ మైనార్టీలు కూడా చంద్రబాబు నాయకత్వం కోరుకుంటున్నారనే సత్యం గ్రహించాలన్నారు. అన్ని వర్గాల ప్రజాభిమానంతో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ 15 స్థానాలకు పరిమితం అవుతుందని, టీడీపీ 165 స్థానాల్లో గెలవనుందని ధీమా వ్యక్తం చేశా రు. సమావేశంలో టీడీపీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు నాదెళ్ల దస్తగిరి, 5, 22, 47 డివిజన్ ఇన్‌ఛార్జిలు జయశేఖర్, శ్రీనివాసులు, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

## స్థలం అమ్మకుంటే చంపుతామని బెదిరిస్తున్నాడు

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:

నేను నా స్థలంలో ఇల్లు నిర్మించుకుంటుంటే మా బంధువు కనకోటి జగదీష్ స్థలం అమ్మమని బెదిరిస్తూ స్థలం తనకు అమ్మకుంటే చంపేస్తానని బెదిరిస్తున్నా డని దేవుని కడపకు చెందిన బాధితురాలు పెండ్లిమర్రి కృష్ణవేణి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమా వేశంలో ఆమె మాట్లాడుతూ ప్రొద్దునే లేస్తానే నీ ముండ ముఖం చూడాల్నా ఆ స్థలం నాకు అమ్మేసి వెళ్లిపో లేకపోతే నిన్ను చంపేస్తానని బెదిరిసఉన్నాడని ఆమె వాపోయారు. కొంత మేరా ముందుగానే ఇల్లు కట్టుకోనికుండా అడ్డుకుంటున్నా డని, పోలీసులకు కూడా ఫిర్యాదు చేశానని తమకు న్యాయం జరగలేదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు విచారించి న్యాయం చేయాలనీ, లేకుంటే తనకు ఆత్మహత్య శరణ్యమని ఆదుకోవాలని ఆమె అధికారులను కోరుతున్నారు.

## నందిమండలంలో తోటబడి కార్యక్రమం

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:



పెండ్లిమర్రి మండలంలోని నంది మండలం ఆర్‌బీకేలో మామిడి తోటలో ఉద్యాన శాఖ అధికారి సింధూరి తోట బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మామిడి తోటలు పూత దశలోనూ, ఇంకా పువ్వు దశలోనూ ఉన్నాయి. కొన్ని తోటల్లో ఇంకా పువ్వు మొగ్గలు కూడా రాలేదు. ప్రస్తు తం కురుస్తున్న అధిక మంచు చలి వాతావరణంలో మామిడి తోటల్లో ఇప్పటికే ఉన్న తేనె మంచు పురుగులతో పాటు బఊబూడిద తెగులు, ఆకుమచ్చ తెగుళ్ల తాకిడి మరింత పెరిగే ఆస్కారం ఉందని తద్వారా రైతులు తీసుకోవా ల్సిన జాగ్రత్తలు మెళకువలను గురించి వారు వివరించారు. రసీం పీల్చే పురుగుల నివా రణకు మందుల పిచికారి ఏ విధంగా చేయాలో తెలిపారు. కార్యక్రమంలో ఉద్యా న శాఖాధికారి సిబ్బంది, రైతులు, ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలి : పిడిఎస్‌యూ

జమ్మలమడుగు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు మెస్ కాస్మొటిక్ ఛార్జీలను పెంచాలని ఫిబ్ర వరి చివరి వారంలో జరగబోవు అసెంబ్లీ సమావేశాలలో బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రగతిశీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జిల్లా కార్యదర్శి ఓరుగంటి నాగేంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ రంగానికి పెద్దపీట వేస్తామని చెప్పి ప్రభుత్వంలోకి వచ్చాక మరిచిపోవడం అన్యాయమన్నారు. 2018లో పెంచిన మెస్ ఛార్జీలను అమలు చేస్తున్నారని, పెంచిన ధరలకు అనుగుణంగా విద్యార్థు లకు మెస్, కాస్మొటిక్ ఛార్జీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జమ్మలమడుగు పీడీ ఎస్‌యూ నాయకులు మహేష్ నాయక్, చైతన్య, సుభాష్, మనోజ్, నరహరి, వంశీ, విజయ్, నితిన్, నరేష్, మనోహర్ పాల్గొన్నారు.

## పచ్చదనం పెంపొందించడమే ఎఫ్ఈఎస్ లక్ష్యం

జమ్మలమడుగు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:



ఫౌండేషన్ ఫర్ ఎకలాజికల్ సెక్యూ రిటీ సంస్థ మదనపల్లి వారి ఆధ్వర్యంలో జమ్మలమడుగు ప్రభుత్వ ఐటీఐ కాలేజీ ఆవరణంలో మాస్టర్ ట్రైనర్స్ లావణ్య, రామకృష్ణ కాలేజీ ప్రిన్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్స్ రామకృష్ణ, లావణ్య మాట్లాడుతూ తమ సంస్థ ముఖ్య ఉద్దేశం పచ్చదనం పెంపొందించడం, అడవులను సంరక్షించడమని తెలిపారు. మండలం లో కొండ, గుట్టను మోడల్‌గా తీసుకొని గ్రామస్థులతో కమిటీ వేసి వాటిని పెంపొందించడమే సంస్థ ముఖ్య ఉద్దేశ మన్నారు. రోజు రోజుకు అడవులు తగ్గి పోతున్నాయని మనం పీల్చుకొనే గాలి కలుషితమై రానున్న రోజుల్లో తీవ్ర ఇబ్బం దులు ఎదురవుతాయన్నారు. కార్యక్రమంలో కాలేజీ యాజమాన్యం, సిబ్బంది, ఎఫ్ఈఎస్ ఫీల్డ్ సిబ్బంది రుబీనా, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులుకు మంచి దిగుబడి రావాలంటే యాజమాన్య పద్ధతులు పాటించాలి

-జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ

సంబేపల్లి, ఫిబ్రవరి01, ప్రభాతవార్త



రైతులకు మంచి దిగుబడి రావాలంటే యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా వ్యవసాయ పద్ధతులు పాటించాలని జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఉమామహేశ్వరమ్మ తెలిపారు. బుధవారం మండలంలోని నారాయణరెడ్డిగారిపల్లి మోటకట్ల, గున్ని కుంట్ల, గురిగింజకుంట గ్రామాలలో సాగు చేసిన వరి వేరుశనగ, అలసంద, పం టలను ఆమె పరిశీలించి, రైతులకు పలు సూచనలు తెలిపారు. ఎక్కువగా మంచు కురుస్తున్నందున పంటలకు అధికంగా రోగాలు వస్తున్నాయన్నారు. ఈ సీజన్‌లో పంట నమోదు చేసుకుని రైతులతో ఆమె ముఖాముఖి మాట్లాడారు వేరుశనగ పంటకు ఆకుపచ్చ తెగులు ఎక్కువగా ఉందని దాని నివారణకు ఒక లీటర్ నీటికి రెండు గ్రాములు షాప్ లేదా ఒక లీటర్ నీటికి టూల్డ్ ఒక ఎంఎల్ కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి వెంకటరమణారెడ్డి, మం డల వ్యవసాయ సలహామండలి అధ్యక్షులు వాసుదేవరెడ్డి, ఆర్‌బికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## గాజులపల్లె సేవా సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు పింఛన్ పంపిణీ

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



కీశే గాజులపల్లె పెద్ద సుబ్బయ్య పెద్ద సుబ్బమ్మ సేవా సంస్థ,ప్రొద్దుటూరు, ట్రస్టీ గాజులపల్లె రామచంద్రుడు ద్వార ప్రతి నెల 1 వ తారీఖున అంధులకు పింఛను పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమము నకు ముఖ్య అతిథిగ త్రీ టౌన్ సీఐ నారాయణ యాదవ్ విచ్చేసి ఈ మాసపు ఫించన్ ఒక్కొక్కరికి రు. 200, వంతున నగదును 44 మంది అంధులకు స్థానిక గాంధీరోడ్డులోని రాయలసీమ ఫర్నీచర్స్ వద్ద పంపిణీ చేశారు. స్టేట్ బ్యాంక్ రిటైర్ మేనేజర్ వరదరాజులు రు.100 వంతున, భక్త పెంచలయ్య రు. 100వంతున, పబ్బతి శ్రీ రాములు రు.100 వంతున నగదును హాజరైన అంధులందరికి అందజేశారు. సురేష్ కుమార్ హాజరైన అంధులందరికీ బిస్కెట్స్ పంపిణీచేశారు. విశ్రాంత ఉద్యోగులు మునిసిపల్ గురప్ప, గోవిందరాజులు, గ్రామీణ బ్యాంక్ గురివిరెడ్డి, ఆరవేటి సుబ్బయ్య,రహిమాన్ , మహమ్మద్ బాస, నల్లం శివశంకర్, గుత్తిసుబ్బారాయుడు, ప్రసాద్, నరసింహులు, వీరయ్య యాదవ్, సర్వేశ్వర్ రెడ్డి, వీరయ్య పాల్గొన్నారు.

## 6న చలో కలెక్టరేట్

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



సిపిఐ ఆధ్వర్యంలో జగనన్న కాలనీల లబ్దిదారులతో ఫిబ్రవరి 6న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర తెలిపారు బుధ వారం స్థానిక పెన్నానగర్ లోని సిపిఐ కార్యాలయంలో శివారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు జగన్ ప్రభుత్వం దగా చేస్తుందని తెలిపారు ఇంటి నిర్మాణంకు ప్రభుత్వ లెక్కల ప్రకారం ఐదు లక్షల ఖర్చు అవుతుం దని కానీ ప్రభుత్వం మాత్రం 1,80,000 లబ్దిదారునికి చెల్లిస్తామని చెప్పి ఇప్పుడేమో లబ్దిదారుడు 35000 చెల్లిస్తేనే ఇంటి నిర్మాణం చేపడతామని లేకుంటే పట్టా వెన క్కి ఇవ్వాలంటూ వాలంటీర్ల బెదిరిస్తున్నారని ఇదేనా జగన్ ప్రకటించిన నవరత్నాల్లో భాగమని ఆయన ప్రశ్నించారు సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సుబ్బ రాయుడు, సహాయ కార్యదర్శి షరీఫ్, పట్టణ శాఖ కార్యదర్శిలు రామకృష్ణ హరి, మచ్చా శ్రీను, ఏసోబు , చంద్రశేఖర్, నారాయణ మూర్తి, ప్రతాప్, ప్రమీల, సుజాత పాల్గొన్నారు.

## ప్రహరీ గోడను ప్రారంభించిన ఎమ్మెల్యే

మైదుకూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :



మైదుకూరు మున్సిపా లిటీ పరిధిలో గల శ్రీ లక్ష్మీ మాధవరాయ స్వామి ఆల యం, ఆలయ కమిటీ కలిసి రూ"50 లక్షల నిధులతో ప్రహరీ గోడను నిర్మించారు. ఈ ప్రహరీ గోడను బుధవారం మైదు కూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, ఆలయ కమిటీ చైర్మన్ భూమిరెడ్డి సుబ్బరాయుడు, డాక్టర్ బద్వేల్ సుబ్బ రాయుడు, ఎలిశెట్టి ప్రసాద్,వైసిపి నాయ కులు పాల్గొన్నారు

## అనుకూలమైన బడ్జెట్ రూపొందించాలి : ఒంటేరు

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉద్యోగులకు రూ.7 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం పట్ల పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఒంటేరు శ్రీనివాసులరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం కోసం కేవలం పన్ను మినహాయింపు మాత్రమే సరిపోదని విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తేనే వారికి మేలు చేకూరుతుందన్నారు. ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేసుకున్న లక్షలాది ఉపాధ్యాయ నిరుద్యోగులు ఉపాధ్యాయ నియామకాలు జరగకపోవడం వల్ల ఇబ్బందుల్లో ఉన్నారని కావున కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల్లో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసేలా రాష్ట్రాలను ఆదేశించి నిధులు కేటాయించాలని నిరుద్యోగ ఉపాధ్యాయ సమస్యలు తీర్చాల్సిందిగా ఆయన కోరారు. ప్రైవేటు ఉపాధ్యాయులు ఉద్యోగ భద్రత, జీవన భద్రత లేక ,ఇతర సౌకర్యాలు లేకుండానే జీవనం నెట్టుకొస్తున్నారని, ప్రస్తుత బడ్జెట్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద రూ. 79 వేలకోట్లు కేటాయించిన సందర్భంగా ప్రైవేటు ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక కాలనీలు నిర్మించాలన్నారు. ప్రైవేటు ఉపాధ్యాయుల ఆరోగ్య భద్రత కోసం ఆయుష్మాన్ భారత్ పథకం కింద వైద్య సౌకర్యాలు అందేలా ప్రత్యేక ఆరోగ్య కార్డులు కల్పించాలని, జీవనజ్యోతి, జీవన సురక్ష వంటి బీమా పథ కాలు వర్తింపజేసి వారికి వారి కుటుంబ జీవన భద్రతకు తోడ్పడాలని కోరారు .

## మెగా వైద్య శిబిరం విజయవంతం

జమ్మలమడుగు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:



ప్రొగ్రెసివ్ అలయన్స్ ఫర్ వాలంటరీ ఇనిషియేటివ్ స్వచ్ఛంద సంస్థ గూడెం చెరువులో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. ఈ వైద్యశిబిరంలో 172 మంది రోగుల ఆరోగ్య సమస్యలకు ఉచిత డాక్టర్ కన్స ల్టేషన్, షుగర్, బీపీ పరీక్షలు నాణ్యమైన మందులను ఉచితంగా అందజేశారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఈ వైద్య శిబిరానికి హాజరై సంస్థ చేస్తున్న నిస్వార్థ సేవలను కొనియాడారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి ప్రముఖ సర్జన్ డా.కిరణ్‌కుమార్, ప్రముఖ స్త్రీ నిపుణులు డా.స్వప్న హాజరై రోగులకు వైద్య సేవలు అందజేశారు. భవిష్యత్తులో ఇలాంటి వైద్య శిబిరాలు మరిన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. మొత్తంగా 172 మందికి ఉచిత వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో స్థానిక ప్రభుత్వ వైద్య సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, గ్రామ సర్పంచ్ స్థానిక యువత పాల్గొని తమ వంతు సహకారాన్ని అందించారు.

## ప్రజల దృష్టి మళ్లించడానికే రాజధాని ప్రకటన

కమలాపురం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల దృష్టి మరల్చడానికే రాజధాని ప్రకటన తీసుకొచ్చారని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్‌బాషా, జిల్లా ఉపాధ్యక్షుడు అంకి రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరు ల సమావేశంలో వారు మాట్లాడుతూ వివేకా హత్య కేసులో ఎంపీ అవి నాష్‌రెడ్డి ని హైదరాబాదులో సీబీఐ విచారించడం, అవినాష్‌రెడ్డి కాల్ డేటా ఆధారంగా తీగ లాగితే డొంక కదిలినట్లు తాడేపల్లికి చెందిన కొంత మంది వ్యక్తుల పేర్లు బయటికి రావడంతో ఈ కేసు విషయంలో సీబీఐ వేగంగా దర్యాప్తు చేయడం తాడేపల్లి ప్యాలెస్‌కు ఎక్కడ ఉచ్చు బిగించుకుంటుందో అనే ఉద్దేశంతో ఢిల్లీ పెద్దలను కలిసేందుకు హుటాహుటిన బయలుదేరి వెళ్లారన్నారు. ఢిల్లీ పెద్దల ఆశీస్సులు లభించక దిక్కు తోచక విశాఖపట్నం రాజధాని అని ఢిల్లీ గ్లోబల్ సమ్మిట్ సన్నా హక సమావేశంలో ఆయన పేర్కొన్నారని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు అంకిరెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, జీవీ రెడ్డి, గంగిరెడ్డిలు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన నూతన ఎమ్మార్వో

కమలాపురం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:



కమలాపురం ఎమ్మార్వోగా నారా యణరెడ్డి పదవీ బాధ్యతలను బుధవా రం స్వీకరించారు. ఆయనకు వీఆర్ఓ లు దుశ్శాలువాలతో సత్కరించారు. ఎంఆర్ఓ నారాయణరెడ్డి గతంలో వల్లూరు ఎమ్మా ర్వోగా పని చేసి బదిలీపై కమలా పురానికి రాగా కమలాపురంలో పని చేస్తున్న అమరేశ్వరి వల్లూరుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా పలువరు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## బడ్జెట్‌లో విద్యకు అరకొర కేటాయింపులే

కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:



కొఠారి కమిషన్ విద్యా రంగానికి జీడీపీలో 6శాతం నిధులు కేటాయించా లని చెప్పినా ప్రస్తుత బడ్జెట్‌లో జీడీపీలో 0.3శాతం, మొత్తం బడ్జెట్‌లో 2.5% మాత్రమే కేటాయించడం దారుణమని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం బడ్జెట్‌తో పోల్చుకుంటే 0.12 శాతం పెరిగినట్లు అనిపిస్తున్నా ఈ నిధులు విద్య ప్రభఉత్వ రంగంలో నిర్వహించడానికి ఏమాత్రం సరిపోవని పేర్కొన్నారు. ఇలా విద్యా రంగానికి అరకొర నిధులు కేటా యింపు చేయడం ద్వారా విద్యా రంగ బాధ్యతల నుంచి ప్రభుత్వం తప్పుకుం టున్నట్లు అర్థమవుతోందన్నారు. సేవింగ్స్ 3లక్షలుగా ఉంటుందని ఆశించిన వారికి తీవ్ర నిరాశ కలిగించిందన్నారు. 7 లక్షల లోపు మినహాయింపు అనేది కొత్త పన్ను విధానానికి మాత్రమే వర్తిస్తుందని ఇదేమాత్రం ఉపయోగ పడదని తెలిపారు. బడ్జెట్ ఆమోదం పొందే లోపు పన్ను మినహాయింపుని 5లక్షలకు సవరించాలని, సేవింగ్స్ 3 లక్షలకు పెంచాలని, శాస్త్రసాంకేతిక రంగాలకు నిధు లు కేటాయించి ప్రభుత్వం పరిశోధనలను ప్రోత్సహించాలని వారు కోరారు.

## వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ట

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:



పొలతల శ్రీమల్లేశ్వర స్వామి దేవ స్థానానికి పోరుమామిళ్ల మండలం కమ్మవారిపల్లె వాస్తవ్యు లు చెరుకూరి చెన్నకేశవనాయుడు ధర్మపత్ని శ్రీమతి రమాదేవి ఆలయానికి నూతన ధ్వజ స్తం భం సమర్పించారు. ఈ సందర్భంగా మంగళవా రం రాత్రి ఆగమపండితులు అర్చకులతో హోమ పూజాది కార్యక్రమాలు ఆలయ ఛైర్మన్ అంబటి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సంప్రదాయ బద్ధంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారు జామున 3 గంటల నుంచి నూతన ధ్వజ స్తంభానికి శుద్ధి పూజ ధాన్యాధివాసం మంత్ర జలంతో పూజలు జరిపి 3.29 గంటలకు యంత్ర స్థాపన చేయడం జరిగింది. అనంతరం ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వ హించి పూర్ణాహుతిగా వించి దాతలకు సత్కరించి తీర్థ ప్రసాదాలు స్వామి వారి ఆశీస్సులు ఇచ్చారు. కార్యక్రమంలో ధ్వస్తంభ దాత చెరుకూరి చెన్నకేశవ నాయుడు రమాదేవి వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు. ఆలయ ఛైర్మన్ అంబటి రాజగోపాల్‌రెడ్డి సతీ సమేతం గా హోమంలో పాల్గొని పూజలు చేశారు.

## రక్తదానం - ప్రాణదానంతో సమానం

జమ్మలమడుగు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:

స్థానిక జమ్మలమడుగు క్యాంబెల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఏఎస్ రసూల్‌బీకి ఏబీ పాజిటీవ్ రక్తం అవసరం కాగా మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్‌రావును సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి కెనరా బ్యాంకు గోల్డ్ అప్రైజర్ సుధీర్‌ను పిలిపించి ఏబీ పాజిటీవ్ రక్తాన్ని బాధితురాలికి రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పథకాల పట్ల ప్రజల్లో ఆనందహేళ

**ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు**

**రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పట్ల ప్రజల్లో ఆనందహేళ కనపడుతున్నదని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండలంలోని శెట్టిగుంట-2, కుక్కలదొడ్డిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పట్ల ప్రజలు ఎంతో సుఖసంతోషాలతో వర్ధిల్లుతున్నారని, ఏ ఇంటికి వెళ్లినా తమకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆనందంగా చెబుతున్నారని అన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ప్రతి పథకంలోను ప్రజల సుఖశాంతులతో వర్ధిల్లుతున్నారని, మా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిత్యం అభివృద్ధిపైనే దృష్టి సారించి అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఇది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ఆస్వాదిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, రమణ, జహంగీర్, సుధాకర్‌రాజు, అంబటి మురళి, షఫీ, మార్కెట్ కమిటి ఛైర్మన్ సుబ్బరామరాజు, బిసి మానటరింగ్ సంస్థ సభ్యులు బత్తల సుబ్రమణ్యం, సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, సుదర్శన్‌రాజు, గోపి, డి.శివరామ రాజు, రమణారెడ్డి, రాజారెడ్డి పలువురు వైసిపికి చెందిన ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కొంతమంది ని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు స్వయంగా పరామర్శించారు.

# రైతన్నకు నిరాశను మిగిల్చిన కేంద్ర బడ్జెట్

**చిట్వేలి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

ఆరుగాలం శ్రమించి అందరి ఆకలి తీర్చే రైతన్నకు కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశను మిగిల్చిందని జిల్లా రైతు సంఘం నాయకులు మలిశెట్టి జతిన్ పేర్కొన్నారు. తాను బుధవారం పాత్రికేయులతో మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సమర్పించిన నివేదిక ప్రకారం రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను ప్రకటించలేదన్నారు. పెరిగిన వంట గ్యాస్, డీజిల్, పెట్రోల్, నిత్యావసర వస్తువులతో ప్రతినిత్యం ఇబ్బందులు పడుతున్న సామాన్య, మధ్య తరగతి ప్రజలకు వాటిని కట్టడి చేసి మద్దతుగా నిలవాల్సింది పోయి బడ్జెట్‌లో వాటి గురించి చర్చే లేదని విమర్శించారు. వైద్యరంగంలో శస్త్ర చికిత్సలకు గాని, మందుల కొనుగోలు విషయంలో కాని ఎటువంటి రాయితీలు ప్రకటించలేదన్నారు. కాగా రాష్ట్ర విభజన తర్వాత ఆర్థిక ఇబ్బందులతో నెట్టుకొస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజిని ప్రకటించకపోవడం అత్యంత బాధాకరమని జతిన్ ఆవేదన వ్యక్తపరిచారు.

# రైల్వే సమస్యల కోసం ఏకతాటిపైకి అన్నిపార్టీలు

**నందలూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



నందలూరు మండలంలోని రైల్వే సమస్యల పరిష్కారానికి మండలంలో ఉన్న అన్ని పార్టీలు ఏకతాటిపై నిలబడి ఐకెపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతకల్ రైల్వే డివిజన్‌లోనే నందలూరు రైల్వే కేంద్రబింధువుగా బ్రిటీష్ కాలంలోనే ఒక వెలుగు వెలిగిన ప్రాంతమని అన్నారు. అటువంటిది నేడు కొంతమంది రాజకీయ అవసరాల కోసం ఈ సమస్యను వాడుకొంటున్నారే తప్ప మండలానికి చేసిందేమి లేదని వారు అన్నారు. ప్రస్తుతం నందలూరు పరిస్థితి నీరు ఉన్న ఎడారిలా అయ్యిందని, వనరులు ఎన్ని ఉన్నప్పటికి దానిగురించి రైల్వే అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే, ఎంపిలు వారి స్వలాభం కోసం చూస్తున్నారు తప్ప సమస్యలు ఉన్నచోట వచ్చి వాటిని పరిష్కరించాలన్న ఉద్దేశ్యం వారికి లేదని, ఎన్నికల ముందు కల్లిబొల్లి మాటలు చెప్పిన గెలిచిన తర్వాతా పత్తా లేకుండా తిరుగుతున్నారని అన్నారు. అలాగే ఇదే చివరి అవకాశమని, ఈ అవకాశం చేజార్చుకొంటే నందలూరు గురించి మాట్లాడుకోవడానికి చరిత్రలో పేజీలు ఉంటాయి తప్ప మాట్లాడుకోవడానికి ఏమి ఉండదని, ఇప్పటికే ఇక్కడ ఉన్నటువంటి శాఖలన్ని నాయకులకు నచ్చినచోటికి మార్చుకున్నారని, సుమారు 100 నుంచి 200 ఎకరాలు ఉన్న ఈ ప్రాంతంలో అభివృద్ధి కనుమరుగైపోయిందన్నారు. కార్యక్రమంలో ఐకెపిఎస్ అధ్యక్షులు పి.మస్తానయ్య, ప్రధాన కార్యదర్శి విశ్వనాధ్, కోఆర్డినేటర్‌లు పి.మహేష్, సభ్యులు, రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయుడు, రాజంపేట యువ నాయకుడు మేడా విజయశేఖర్‌రెడ్డి, మండల లయన్స్‌క్లబ్ సభ్యులు, యెద్దల విజయసాగర్, స్వామ్రాజ్, దేవిడ్, జుల్ఫీకర్, సమరసింహా, పల్లె గ్రీష్మంత్‌రెడ్డి, గ్రౌండ్ యూత్ సభ్యులు, ప్రజలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశ చరిత్రలో నిలిచిపోయేలా గడప గడపకూ మన ప్రభుత్వం

**– ఎమ్మెల్యే డా॥ సుధ**

**బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ప్రతిష్మాత్మకంగా చేపట్టిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం దేశ చరిత్రలో ఒక అద్భుతమైన కార్యక్రమంలా నిలుస్తుందని ఎమ్మెల్యే డా॥ సుధ అన్నారు. బుధవారం మున్సిపాలిటీలోని 5వ వార్డులో కౌన్సిలర్ రత్నమ్మ, వార్డు ఇన్‌ఛార్జ్ సింగసాని శివయ్య ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటి వరకూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను ఎమ్మెల్యే డా॥ సుధ వివరిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వార్డులో పర్యటించారు. అనంతరం ఎమ్మెల్యే డా॥ సుధ మాట్లాడుతూ దేశ చరిత్రలో ఒక అద్భుతమైన కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని, ఇందులో భాగంగానే ప్రజా ప్రతినిధులు ప్రజలతో మమేకమై వారి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకూ గడప గడపకూ వెళుతున్నామన్నారు. అనంతరం వార్డులోని సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. జగనన్న ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి, కౌన్సిలర్ రత్నమ్మ, సచివాల యాల కన్వీనర్ యద్దారెడ్డి, బిజ్జం రమణ, అనిల్ కుమార్ రాజు, ఆవుల శ్రీను, 7వ వార్డు ఇన్‌ఛార్జ్ గానుగపెంట రమేష్ బాబు, షరీఫ్, బోలా నారాయణ, పుత్తా శ్రీరాములు, సరిటాల మౌలాలి, సింగసాని రాజేష్, కుప్పాల రమణ, ఫ్రూట్స్ షఫితో పాటు పలువురు వైసీపీ నాయకులు,

# మేయర్ సురేష్ బాబును పరామర్శించిన మున్సిపల్ ఛైర్మెన్

**బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త :**



కడప మేయర్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు సురేష్ బాబును బుధవారం వారి స్వగృహంలో మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి పరామర్శించి వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. మేయర్ సురేష్ బాబు త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఉండాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. వీరి వెంట చెన్నకేశవ స్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ వాకమళ్ళ రంగారెడ్డి, పంగా చెన్నకృష్ణా రెడ్డి, శివరామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రమశిక్షణ నిజాయితీని అలవర్చుకోవాలి

**-కృష్ణ మన్యం**

**రాయచోటి అర్బన్.ఫిబ్రవరి01 ప్రభాతవార్త**




ప్రస్తుత సమాజంలోని యువత క్రమశిక్షణని జాయితీ అలవర్చుకోవాలని 100 డ్రీమ్స్ ఫౌండేషన్ ఛైర్మన్ మరియు మోటివేషనల్ స్పీకర్ కృష్ణ మన్యం అన్నారు. రాయచోటి పట్టణం శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జరిగిన యంగ్ తరంగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యి విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆర్థిక సమానతలను తొలగించాలంటూ యువత నీతి నిజాయితీ క్రమశిక్షణ వంటి లక్షణాలు అలవర్చుకొని విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన సూచించారు. జాతి నిర్మాణానికి ప్రశ్నించే హక్కు సామాజిక ఆర్థిక రాజకీయ అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని యువతకు సూచించారు. యువత రక్తదానం అవయవదానం, ఓటు హక్కు వినియోగం వంటి అంశాలపై సామాజిక అవగాహన కల్పించి ప్రజలలో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర డా.ఎం.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ కష్టాలు, సమస్యలు సవాళ్లను కఠిన నిర్ణయాలను తీసుకోకుండా పరిష్కారం దిశగా ఆలోచించి ముందడుగు వేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం అనంతరం శ్రీకృష్ణ మన్యం ను దుశ్యాలవాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు.కార్యమ్రకంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.బాలాజి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించగలిగేవారినే చట్టసభలకు పంపాలి

**– పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు మిట్టా కృష్ణయ్య**

**బద్వేలు, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త :**

ప్రస్తుతం ఉపాధ్యాయ లోకానికి ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించగలిగే నాయకులను మాత్రమే చట్ట సభలకు పంపాలని పిఆర్‌టియు ఏపి రాష్ట్ర అధ్యక్షులు మిట్టా కృష్ణయ్య పిలుపునిచ్చారు. నేడు పాఠశాలల విరామ సమయాలలో బి.కోడూరు, పోరుమామిళ్ళ, కలసపాడు మండలాల్లోని వివిధ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయ సమస్యలపై ఉపాధ్యాయ మిత్రులతో జరిగిన సమావేశాలలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉపాధ్యాయులకు దీర్ఘకాలంగా ఉన్న అనేక సమస్యలతో పాటు ప్రస్తుతం నూతనంగా ఉత్పన్నమయ్యే సమస్యలన్నింటిని ప్రభుత్వానికి నివేదించి చాకచక్యంగా సదరు సమస్యలన్నింటిని పరిష్కరించగలిగే సమర్థులైన వారినే త్వరలో జరుగబోవు పశ్చిమ రాయలసీమ శాసన మండలి ఎన్నికలలో ఎన్నుకోవాలని కోరారు. పిఆర్‌టియుతో పాటు 35 ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘాలను మరియు ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో పోటీ చేయుచున్న యం.వి.రామచంద్రారెడ్డి ఉపాధ్యాయ కుటుంబానికి చెందిన వ్యక్తిగా విద్యా శాఖలో చిన్న స్థాయి ఉద్యోగి నుండి కమీషనర్ స్థాయి వరకు అందరితో సత్సంబంధాలు ఉన్న వ్యక్తిగా అటు రాజకీయంగానూ నాయకులందరితో పరిచయాలు ఉన్న వ్యక్తి కావున ఉపాధ్యాయులకు ఉన్నటువంటి సమస్యలన్నింటిని పరిష్కరించగలిగే సమర్థుడు కనుకనే ఉపాధ్యాయులు తమ మొదటి ప్రాధాన్యత ఓటును పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్‌టియు ఏపి బలపరిచిన అభ్యర్థి యం.వి.రామచంద్రా రెడ్డిని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణ, రవి శంకర్, రాష్ట్ర మరియు జిల్లా నాయకులు ఎ.బి.రామకృష్ణం రాజు, వారాల శ్రీనివాసులు, కూరాకు రవీంద్ర, చలపతి రాజు, రాజా రఘువర్ధన్, రవీంద్ర, సుబ్బారావు, సురేష్, బాల ఓబన్న, ఐడిపి సుందరరాజు పాల్గొన్నారు.

# ఏఎల్ఎం పవన్ విద్యుత్తు షాక్‌తో మృతి

**– ఆర్థిక సాయం చేసిన వైసీపీ నాయకులు**

**ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**



ఓబులవారిపల్లె మండలం చెన్నరాజుపోడు విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఏఎల్ఎం పవన్‌కుమార్ ఇటీవల విద్యుదాఘాతంతో మృతి చెందాడు. ఈ మేరకు ఆయన కుటుంబ సభ్యులకు బుధవారం ఏపీ టూరిజం డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డి, వైసీపీ రాష్ట్ర ప్రచార ప్రధాన కార్యదర్శి సీపీ నాగేంద్రలు రూ.50వేలు ఆర్థిక సాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. రైల్వేకోడూరు ఏడీ బాలాజీ, ఓబులవారిపల్లె ఏఈ విజయ్‌కుమార్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఈ ఆర్థిక సాయం అందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం పట్ల వారిని విద్యుత్తు అధికారులు, పలువురు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్, లైన్‌మెన్లు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘీక కార్యకలాపాలపై జులుం విధించిన అన్నమయ్య జిల్లా పోలీసులు

**రాయచోటి.ఫిబ్రవరి01 ప్రభాతవార్త**



అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు పర్యవేక్షణలో జనవరి 1 నుంచి 31 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు సిబ్బంది రోడ్డు ప్రమాదాలు, జూదం, సారా, మద్యం, నిషేధిత ఖైనీ, గుట్కాలు, గంజాయి, ఇసుక అక్రమరవాణాలపై అరికట్టేందుకు కఠిన చర్యలు చేపట్టారు. ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ప్రయోగాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో బాగంగా ఎర్రచందనం అక్రమ రవాణా చేయు గ్రామాలుగా గుర్తించబడిన గ్రామాలలో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది సంచరిస్తూ అట్టి 40 గ్రామాలలో నివసిస్తున్న 02 మంది ఎర్ర చందనం స్మగ్లర్లును మరియు 173 మంది కూలీలను చెక్ చేసి వారి జీవన విధానాలు మరియు ప్రస్తుతం వారు చేయు పనులు గుర్తించి ఆరాతీసి మరలా ఎర్ర చందనం అక్రమ రవాణా చేయకుండా సమాజంలో గౌరవ ప్రదంగా జీవించాలని వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. మద్యం అక్రమ రవాణా విక్రయాలకు పాల్పడుతున్న వారిపై పోలీస్‌లు, సెబ్ వారు రైడ్ చేసి సంయుక్తంగా 314 రైడ్స్ నిర్వహించి 127 కేసులు నమోదు చేసి 82 మంది ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 603 లీటర్‌లు నాటు సారా మరియు 2541 మద్యం పాకెట్స్ మరియు 10 వాహనాలను స్వాదీనం చేసుకున్నారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పేకాట ఆడుతున్న వారిపై పోలీస్‌లు రైడ్ చేసి 104 కేసులు కట్టి 535 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.10,36,176 లను స్వాదీనం చేసుకున్నారు. ఎర్ర చందనం అక్రమ రవాణా అరికట్టుటకు చేసిన చర్యలలో భాగంగా కెవి పల్లి పోలీస్ స్టేషన్ నందు 1 కేసు నమోదు చేసి 2 ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 1,20,000 విలువ చేసే 4 ఎర్రచందన దుంగలను మరియు ఒక వాహనమును స్వాదీనపరుచుకున్నారు. గంజాయి అక్రమ రవాణా అరికట్టుటకు చేసిన చర్యల్లో భాగంగా రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ నందు 2 కేసులు నమోదు చేసి 7 ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 6.55 కెజీల గంజాయిని స్వాదీన పరుచుకున్నారు. ఎర్రచందనం నాటుసారా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని పేకాట కోడి పందేలు ఆడుతున్నారని అనుమానం ఉన్న వారిపై 251 కేసులు నమోదు చేసి 1383 మందిన బౌండోవర్ చేశారు. దిశా యాప్ అక్టోబర్ నెలలో 3223 మంది డౌన్‌లోడ్ చేసినారు, జిల్లా వ్యాప్తంగా మహిళలపై దాడులు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటిపై నిఘా ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాలలో దిశా మొబైల్ వాహనాలతో గస్తి ముమ్మరం చేశారు. జనవరి నెలలో 141 పిటీషన్‌లు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు స్పందన కార్యక్రమంలో స్వీకరించి వారికి చట్ట పరిధిలో న్యాయం చేయడం జరిగింది.

# సిమెంట్ ట్రక్కును ఢీకొని బోల్తాపడిన గ్యాస్ ట్యాంకర్

**–వ్యక్తికి తీవ్రగాయాలు**

**చిన్నమండెం. ఫిబ్రవరి 01 ప్రభాతవార్త**



మండలంలోని కేశాపురం గ్రామం దేవలంపేట చెక్ పోస్ట్ వద్ద బుదవారం మదనపల్లి వైపు నుంచి రాయచోటి వైపు వెళ్తున్న గ్యాస్ ట్యాంకర్ అతివేగంగా వచ్చి రోడ్డుపై నిలిచి ఉన్న సిమెంట్ ట్రక్కును ఢీకొని గురు ధాబా దగ్గర మోటర్ సైకిల్ ఆపి టీ తాగుతున్న గుర్రంకొండ మండలం గుట్టకిందపల్లికి చెందిన మల్లికార్జున అను వ్యక్తిని ఢీకొని కెఎ01ఎహెచ్4345 నంబర్‌గల గ్యాస్ ట్రక్కు బోల్తాపడింది. ట్యాంకర్ ఢీకొన్న సంఘటనలో మల్లికార్జునకు తలకు తీవ్రగాయాలు కాగా పక్కన ఉన్న మహీంద్ర హోటల్‌కు చెందిన షర్మిలాకు గాయాలయ్యాయి. అక్కడే పార్క్ చేసి ఉన్న దేవళంపేటకు చెందిన ఖాజా మొద్దీన్ మోటర్ సైకిల్ ఏపి04ఎటి1022ను ఢీకొట్టగా పూర్తిగా దెబ్బతినింది. మల్లికార్జున పిర్యాదుమేరకు చిన్నమండెం ఎస్ఐ రమేష్‌బాబు కేసు నమోదు చేసుకుని దరా ్యప్తు చేస్తున్నట్లు తెలిపారు. సంఘటనాస్థలంలో గ్యాస ట్రక్కు సమీపంలోకి ప్రజలను వెళ్లకుండా పోలీస్‌లు బందోబస్తు నిర్వహించారు. అగ్నిమాపక యంత్రం వచ్చి సమస్యను పరిష్కరించారు.

# జాతరకు వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పించాలి

**లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**



ఫిబ్రవరి 20 నుంచి 22 వరకు జరుగు అనంతపురం గంగమ్మ జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించామని లక్కిరెడ్డిపల్లె సీఐ వరప్రసాద్, గంగమ్మ ఆలయ ఛైర్మన్ నరసింహారెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం గంగమ్మ దేవాలయంలో అధికారులు గంగమ్మ జాతరపై అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. రాయలసీమ నుంచి ఇతర రాష్ట్రాల నుంచి కూడా గంగమ్మ భక్తులు అధికంగా రావడం జరుగుతుంది. ఇందులో భాగంగా భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించి ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్తు, తాగునీరు, పార్కింగ్, క్యూలైన్లు తదితర వాటిని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి రవీంద్రరాజు, ఎస్సై వినోద్‌కుమార్, ఎక్సైజ్‌శాఖ సీఐ వినీలత, సర్పంచ్ వెంకటనారాయణరెడ్డి, ఆలయ ధర్మకర్తలు, మండల అన్నిశాఖల అధికారులు, ఆలయ పూజారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముమ్మరంగా వాహనాలు తనిఖీ

**సంబేపల్లి.ఫిబ్రవరి01 ప్రభాతవార్త**



సంబేపల్లి మండలంలో ఎస్ఐ ఎస్ఎండి షరీఫ్ తన సిబ్బందితో కలిసి బుధవారం ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేశారు. పలు వాహనాల రికార్డులను పరిశీలించారు. రికార్డులను సరిగా లేని వాహనాలను, హెల్మెట్ ధరించని వారికి, సీట్ బెల్ట్ ధరించని వారికి సుమారు 20 వాహనాలకు జరిమానాలు విధించామన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ టువీలర్, ఫోర్ వీలర్ డ్రైవింగ్ వాహనదారులు ఖచ్చితంగా ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. అంతేకాకుండా వాహనదారులు రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే ప్రమాదాలు జరగవన్నారు.

# జేఎన్‌టీయూ ప్రిన్సిపల్‌గా ప్రొఫెసర్ వసుంధర

**పులివెందుల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**

పులివెందుల జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్‌గా ప్రొఫెసర్ వసుంధర బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇదే కళాశాలలో సీఎస్ఈ డిపార్ట్‌మెంట్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఈమె ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# వైభవంగా కోదండరామాలయంలో బీష్మఏకాదశి వేడుకలు

**ఒంటిమిట్ట పిబ్రవరి 1 ప్రభాతవార్త:**



స్థానిక కోదండరామాలయంలో బుధవారం బీష్మఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు వీణరాఘవాచార్యులు, శ్రావస కుమార్, పవన్‌కుమార్, మనోజ్‌కుమార్, రఘులు మూల విరాట్‌లకు అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. తరువాత గ్రామోత్సవం నిర్వహించారు. పలు ప్రాంతాలనుంచి భక్తులు విచ్చేసి కోదండరాముని గ్రామోత్సవంలో పాల్గొన్నరు.కార్యక్రమంలో ఆలయ ఆదికారులు,సిబ్బంది ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

# హజరత్ సాదక్‌వల్లిసాహెబ్‌కు గంధం సమర్పించిన జగన్‌మోహన్‌రాజు

**ఒంటిమిట్ట పిబ్రవరి1 ప్రభాతవార్త:**

ఒంటిమిట్ట చెరువు సమీపంలో వున్న హజరత్‌సాదక్‌వల్లి సాహెబ్ దర్గాకు రాజంపేట టిడిపి నాయకుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు గంధంను సమర్పించారు. ఈ దర్గాకు ఈనెల 1 , 2 వతేదీన ఉరుసు నిర్వహిస్తున్నరు. ఉరుసు సందర్భంగా టిడిపి నాయకుడు జగన్‌మోహన్‌రాజు బుధవారం సాయంత్రం గంధంను సమర్పించారు. ఈ సందర్భంగా లు ముస్లిం సోదరులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలోరాష్ట్ర కల్లు గీత కార్మికుల కార్పోరేషన్ మాజీ డైరక్టర్ కోమరా వెంకటనరసయ్య,నాయకులు షఫీవుల్లా, షాహుషన్, రహమతుల్లా,మామిళ్ళ శ్రీహరి,హరినాద్‌రెడ్డి, శివారెడ్డి, బోగా శంకరయ్య, పసుపులేటి రమణ,సుబ్బరాజు,మదు,సూర్యనారాయణరాజు, నాగేంద్రా,రాజేష్ వర్మా, శేషారెడ్డి,శ్రీనివాసులరెడ్డి,వినోద్‌రెడ్డి, బుడెన్‌సాబ్,ఆమీర్

# లోకేష్‌పాదయాత్ర దిగ్విజయంగా సాగాలని దర్గాలో ప్రార్థనలు

**వేంపల్లె, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**



రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న దుష్ట, దుర్మార్గ పాలనకు స్వస్తి పలుకుదామని టీడీపీ సీనియర్ నాయకుడు, మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు మహమ్మద్ షబ్బీర్ పిలుపునిచ్చారు. బుధవారం వేంపల్లెలోని కాలేజిరోడ్డులో ఉన్న సాదక్‌వల్లి దర్గా వద్ద ఆయన, ఇతర టీడీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పేరుతో దాదాపు 400రోజులు 4000 కిలోమీటర్ల మేర టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగుతోందని, ఎటువంటి ఆటంకాలు లేకుండా పాదయాత్ర కొనసాగాలని సాదక్‌వల్లి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశామన్నారు. అలాగే నందమూరి తారకరత్న ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థించామన్నారు.కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, తిప్పారెడ్డి, పి.వి.రమణ, గోటూరు నాగభూషణం, అల్లా బకాష్, ఇతర నాయకులు మహబూబ్‌షరీఫ్, ఇలియాస్, బాబాగౌస్, అయూబ్, పోతిరెడ్డి శివ, శివయ్య, యాసిన్, బాబు, కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రుచికరమైన వంటకాలతో రాజసం ఫ్యామిలీ రెస్టారెంట్

**డిప్యూటీ సిఎం అంజాద్ బాష, హీరోయిన్ మెహ్రీన్ పిర్జాదా**

**కడప, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**



ప్రత్యేక వంటకాలతో రాజసం ఫ్యామిలీ రెస్టారెంట్‌ను డిప్యూటీ సీఎం అంజద్ భాషా హీరోయిన్ మెహ్రీన్ పిర్జాదాలు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజసం రెస్టారెంట్ అధినేతలు రామసుబ్బారెడ్డి జనార్దన్ రెడ్డిలు సంజీవరెడ్డిలు కార్పొరేట్ నగరాల రెస్టారెంట్లకు దీటుగా జిల్లా ప్రజలకు కడపలో ప్రారంభించడం ఎంతో సంతోషమన్నారు. ఈ ప్రాంత ప్రజలు ప్రేమాభిమానాలు కలిగినవారని వంటకాలలో ప్రత్యేకత కలదన్నారు. అనంతరం హెూటల్ యజమానులు రామ సుబ్బారెడ్డి జనార్దన్ రెడ్డి సంజీవరెడ్డి లు మాట్లాడుతూ మా రెస్టారెంట్లో వెజిటేరియన్ వంటకాలతో పాటు నాన్ వెజిటేరియన్ వంటకాలు మంచి రుచికరమైన వంటకాలతో ప్రజలకు అందించటానికి రాజసం ఫ్యామిలీ రెస్టారెంట్‌ను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రజలు మా ఫ్యామిలీ రెస్టారెంట్‌ను సందర్శించి రుచులను ఆస్వాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ దుర్గాయపల్లె మల్లికార్జునరెడ్డి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు పాకా సురేష్, టిడిపి సీనియర్ నాయకులు ఆలంకాన్ పల్లి లక్ష్మారెడ్డి, టిడిపి 49వ డివిజన్ కార్పొరేటర్ ఉమాదేవి, టిడిపి నాయకులు మన్మోహన్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, కుమార్ రెడ్డి, కిషోర్ రెడ్డి, జయరామి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, వైసీపీ నాయకులు, టిడిపి నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పెరేడ్‌లో ప్రతిభ కనబరిచిన రవికుమార్‌కు ప్రశంసలు



సంబేపల్లి.ఫిబ్రవరి01 ప్రభాతవార్త

సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న రవికుమార్ అన్నమయ్య జిల్లా రిపబ్లిక్ డే పెరేడ్‌లో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచారని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం పాఠశాల నందు రవికుమార్‌కు మెమెంటోను అందజేసి అభినందనలు తెలిపారు. అంతేకాక పాఠశాలలో నిర్వహించే స్కౌట్ కార్యకలాపాలలో కూడా రవికుమార్ చురుకుగా పాలొ ంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ పని అయిపోయింది

**– కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మెన్ నర్రెడ్డి తులసి రెడ్డి**

**బ్రహ్మంగారి మఠం, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త :**



రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ పని అయిపోయిందని వైకాపా నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి రావాలని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మెన్ నర్రెడ్డి తులసి రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ లు పేర్కొన్నారు. బుధవారం బ్రహ్మసాగర్ ప్రాజెక్టును పరిశీలించి హత్ చే హత్ జోడో అభియాన్ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రాలు, రాహుల్ గాంధీ లేఖను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి జైలుకు పోయినా ఆశ్చర్యపోవలసిన అవసరం లేదని, రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వం పట్ల అసహనం, అసంతృప్తితో ఉన్నారని, రాష్ట్రంలో అప్పులు, అవినీతి, అరాచకం, మద్యం, గంజాయి, డ్రగ్స్ ఆంధ్రప్రదేశ్‌గా మారిందని నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో మాఫియా రాజ్యమైపోయిందని, భూమి, ఇసుక, మద్యం, గనులు, ఎర్రచందనం మాఫియాలు వీర విహారం చేస్తున్నారన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని, వైకాపా నాయకులు, కార్యకర్తలు రావాలని ఆయన పిలుపునిచ్చారు. స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి రాహుల్ గాంధీని భారత ప్రధానిగా చేయాలని పదే పదే చెప్పేవారని, ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీలో చేరి అందరం చెయ్యి చెయ్యి కలుపుదామన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాస రావు, నజీర్ అహమ్మద్, సుబ్బరాయుడు, జకరయ్య, తిరుమలేసు, శ్యామలమ్మ, అమరనాథ్ రెడ్డి, ఉత్తన్న, శివయ్య, ఆరిఫుల్లా, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ హరి ప్రసాద్

**కాశినాయన, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త :**




పోరుమామిళ్ళలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ బదిలీపై కాశినాయన మండల ఎస్ఐగా బదిలీ అయ్యారు. మండలంలోని పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ ప్రవీణ్ కుమార్‌ను జిల్లా అధికారులు యర్రగుంట్లకు బదిలీ చేశారు. బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ హరి ప్రసాద్ మండలంలోని అన్ని గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తామని, మండలంలోని ఎటువంటి అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడే వారిపై మరియు మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్ఐ హరి ప్రసాద్ తెలియజేశారు.

# ఆడపూరు ఓ ఇంటిలో చోరీ

**నందలూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

నందలూరు మండలంలోని ఆడపూరు గ్రామ పంచాయతి పరిధిలో గురుకుల పాఠశాల సమీపంలో నివాసం ఉంటున్న జంగిటి గంగాధర్ మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిలో ఎవరు లేని సమయంలో తలుపులు పగులకొట్టి చోరీకి పాల్పడ్డారని నందలూరు ఎస్ఐ మైనుద్దీన్ తెలిపారు. ఇందులో ఒక గొలుసు మాత్రమే దొంగలించబడిందని, దీనిపై క్లూస్‌టీమ్ వారు వేలిముద్రలు సేకరించారని, దీనిపై దర్యాప్తు చేపడుతున్నామని, పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని ఎస్ఐ తెలిపారు.

# జాతీయ క్రీడా పోటీలకు శ్లోకా విద్యార్థుల ఎంపిక

**వేంపల్లె, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**

జాతీయస్థాయి టార్గెట్‌బాల్ క్రీడా పోటీలకు వేంపల్లె శ్లోకా స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ బండి నవనీశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన వేంపల్లెలో విలేకర్లతో మాట్లాడుతూ విజయవాడలో స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి టార్గెట్‌బాల్ పోటీల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు అభినవ్, వెంకట తేజ, అశ్వినిలు అద్భుతమైన ప్రతిభకను కనపరిచి, జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. అలాగే విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి చూపుతూ ఉత్తమంగా రాణించాలని భవిష్యత్తులో స్థిరమైన స్థానం సంపాదించాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులకు తమ పాఠశాల నుండి ఎల్లవేళలా సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు. లక్ష్య సాధన దిశగా ప్రతి విద్యార్థి అలవరచుకోవాలని సూచించారు. జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థుల పట్ల కరస్పాండెంట్‌తో పాటు ప్రిన్సిపల్ రమేష్, పీఈటీ నారాయణ, నాయక్‌స్వామి, తదితర ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.